శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

జెడ్పీలో ఆంధ్రకేసరికి ఘన నివాళులు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని మంగళవారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాల యంలో ఆయనకు చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డిప్యూటీ సీఈఓ చిరంజీవి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు న్యాయశాస్త్రంలో పట్టాపొందడంతోపాటు ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మపాత్ర పోషించడే కాకుండా సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడన్నారు.

వినాయక నిమజ్జన ఘాట్ పరిశీలించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త: ఈ నెల 31వ తేది నుంచి ప్రారంభమవుతున్న వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లలో భా గంగా స్థానిక ఇరుకళల పరమేశ్వరి దేవాలయం సమీపంలోని స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద జరుగుతున్న పనులను నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మంగళవారం పరిశీలించారు. ఘాట్ నిర్మాణ పనులు, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను పర్యవేక్షించిన కమిషనర్ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఇంజనీరింగ్ అధికారి శేషగిరిరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

రెండుబైకులు ఢీ ఇద్దరికి గాయాలు

కలిగిరి, ఆగస్టు23, ప్రభాతవార్త:కలిగిరి పంచాయితీలోని జిర్రావారి పాళెంవద్ద రెండుబైకులు ఢీకొన్న ప్రమాదంలో ఆద్దరు వ్యక్తులు గాయాలపాలైనారు.ప్రత్యక్ష సాక్షులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు కలిగిరికి చెందిన చలంచర్ల రాఘవేంద్ర జిర్రావారిపాళెంలో ఉన్న తమ తల్లిదండ్రులను చూసి వస్తున్నాడు. ఈ క్రమంలో బసిరెడ్డిపాళెం కు చెందిన మదన్ అనే యువకుడు బైక్‌పై వెళ్తున్నాడు రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో రాఘవేంద్రకు భలమైన గాయాలు కాగా మదన్‌కి కూడా స్వల్ప గాయాలైనాయి. విషయం తెలుసుకున్న కలిగిరి పోలీసులు సంఘటనా స్తలానికి చేరుకొని క్షత గాత్రులను 108సహాయంతో మొదట ఆత్మకూరు మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించి కేసు నమోదు చేసినట్లు యస్ఐసూర్య ప్రకా ష్‌రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతానికి చర్యలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ప్రారంభించేందుకై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 30న నెల్లూరు వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. మంగళవారం సాయంత్రం నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి నెల్లూరు బ్యారేజ్‌ను సందర్శించిన కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. బ్యారేజ్ వద్ద నీటినిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన విద్యుత్‌శాఖకు సంబంధించిన పెండింగ్ పనులన్నీ బుధవారం సాయంత్రానికి పూర్తిచేయాలన్నారు. అనంతరం కోవూరు షుగర్‌ఫ్యాక్టరీలోని ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ హెలీప్యాడ్ ఏర్పాటుకు అనుకూలమా..లేదా అన్న విషయమై పోలీస్ అధికారులతో చర్చించారు.

నెరవేరనున్న జిల్లా ప్రజల చిరకాలవాంఛ : సిటీ ఎమ్మెల్యే

ఈ సందర్భంగా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ 2007లో దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా పురుడు పోసుకున్న నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ఆయన కుమారుడైన జగన్మోహన్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించుకోవడం దైవనిర్ణయమన్నారు. రాజశేఖర్‌రెడ్డి తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల బ్యారేజ్‌ల నిర్మాణం నత్తనడకన సాగిందన్న ఆయన జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో జలవనరులశాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత పనుల వేగం పెంచి బ్యారేజీల నిర్మాణం పూర్తయ్యేలా కృషిచేశానన్నారు. కోవూరు, సర్వేపల్లి, నెల్లూరురూరల్ పరిధిలోని రైతాంగానికి మేలు చేయడమే కాకుండా నగర ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూసేందుకే నెల్లూరు బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి

కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ హరిత, ఏఎస్పీ హిమవతి, టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్, నెల్లూరు ఆర్‌డిఓ మలోలలు పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూసమానులే

ముత్తుకూరు,ఆగస్టు23,ప్రభాతవర్తః చట్టం దృష్టాలో అందరూ సమానులేనని జిల్లా న్యాయసేవా అదికార సంస్త కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులు అన్నారు.మంగ ళవారం ముత్తుకూరు మండలంలోని పంటపాలెం బైపాస్‌లో వున్న త్రిబులెఫ్ ఫాయాయిల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు,కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవా అదికార సంస్త చైర్మన్ మరియు జిల్లా ప్రదాన న్యామూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం ఈన్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ 2022 సంవత్సరం లో హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పర్యావరణ కాలుష్యం, మానవ హక్కుల ఉల్లంఘనపై స్పెషల్ ప్రోగ్రామ్ చెయ్యమన్నారన్నారు.ఈనేపద్యంలో అక్క డక్కడ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మ న్నారు.ముఖ్యంగా

ఆర్థికంగా సామాజికంగా వెను కబడిన వర్గాలకు, నిరక్ష్య రాస్యులకు,దివ్యాంగులకు ఉచిత న్యాయ సహాయం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం 1987లోన్యాయ నేవాదికార చట్టాలను రూ పొందించి దేశవ్యాప్తంగా న్యాయసేవాదికార సంస్తలను ఏర్పాటుచేసి ప్రతి వక్కరికి ఉపయోగమడేలాగా చర్యలు తాసుకోవడం జరుగు తుందన్నారు.బాల్యవివాహాలు,బాలకార్మిక వ్యవస్త నిషేదం,హిందూ మ్యారేజ్ యాక్ట్ చూర్చి వివరిం చారు.ఈ కార్యక్రమంలో తహసిల్‌దార్ మనోహర్‌బాబు,ఇండస్ట్రియల్ జి.ఎం శ్రీనివాసు లు,ఎం.పి. డి.ఒకార్యా లయ ఎ.ఒ లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహానికి అనుమతులు అవసరం : సిఐ

బుచ్చి ఆగస్టు 23 ప్రభాతవార్త వినాయక విగ్రహాల ఏర్పాటుకు కమీటి నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాళెం సిఐ కోటేశ్వరరావు తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపద్యంలో గ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవ్వరైనా తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

సింహ,గరుడ,వాహనాలపై వెంకయ్య దర్శనం

వెంకటాచలం ఆగస్టు 23 ప్రభాతవార్త గోలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి 40వ ఆరాధాన మహోత్సవాలు భాగంగా 6వ రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి.వేకువ జామ నుంచి గోపుజతో స్వామి వారిని నిత్య పూజలు,సుప్రభాతసేవ,అబిషేకం,పూజ,హరతి,ప్రసాద వినియోగం నిర్వహించారు.ఉదయం 10 గంటలకు వెంకయ్య స్వామిని సింహవాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవమును మేళా,తాళాలు, మహిళలు కోలాటాలు నడమ ఉత్సహమును నిర్వహించగా సింహ వాహనంపై గోలగమూడి వీదుల్లో విహరించారు..దారి పోడుపునా మహిళలు వెంకయ్య స్వామికి కోబ్బరి కాయలు కోట్టి పూజలు నిర్వహించారు.ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన టి.సునీల్‌రెడ్డి,భాస్కర్ శరణి వ్యవహరించారు. మద్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఉత్సవము మందు చిన్నార్లు,మహిళలు కోళాటాలు నృత్యాలు నిర్వహించారు. .మహిళలు కర్పూర నీరాజనాలు అందించి తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. రాత్రి 8గంటలకు అశ్రముముచే ఏర్పాటు చేయబడిన

గంగవరప్రసాద్ నాటకతర్న,ఉప్పలూరు వారి ఆద్వర్యంలో కనకదుర్గా విజయసాయి,నాట్య మండల వారిచే మోహిని భస్మాసుర,(పద్యనాటకం) సత్యహరిచంద్ర,గయోపాఖ్యాం (వార్‌సీను) నాటకం నిర్వహించారు.రాత్రి 9 గంటలకు వెంకయ్యస్వామిని గరుడ వాహన సేవపై భక్తులకు గ్రామంలో వైభవంగా వెంకయ్య స్వామి భక్తులకు దర్శినం విచ్చారు. రాత్రి సేవకు బి,వి,లక్ష్మి, హేమంత్‌రెడ్డి, భయకర్తలుగా,వ్యవహరించారు.

ఆరాదాన ఉత్సవాలు నేడు ఆరాదాన ఉత్సవాలు నేడు రథోత్సవము,రాత్రికి తెప్ప మహోత్సవమును వైభవంగా నిర్వహించునున్నారు.చివరి రోజు కావడంతో భక్తులు అదీక సంఖ్యలో రానున్నారు,ఇప్పటి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.రథోత్సవమునకు పచ్చా సురేష్‌నాయడు,వెంకటేశ్వర్లు నాయ డు,రాదాకృష్ణనాయడు,శ్రీనివాసులు నాయడు ,సౌత్ అమలూరుకు చెందిన ఉభయకర్తలుగా వ్యవహరించునున్నారు.రాత్రి తెప్ప మహోత్సవమునకు అత్యంత వైబవంగా నిర్వహించనున్నారు.

నేడు మంత్రి కాకాణి స్వామికి పట్టు వస్త్రములు సమర్పణ

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెంకయ్య స్వామి వారికి ఉదయం 8.30 గంటలకు పట్టు వస్త్రములు సమర్పరిస్తారు.

రైతులను విచరించిన పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్

జలదంకి,ఆగస్టు23,ప్రభాతవార్తః జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పద్మ మంగళవారం మండలంలోని చినక్రాకలో పర్యటించింది.ఈసందర్భంగా గ్రామ రైతులను విచారించిం ది.వారితో అందరితో మాట్లాడింది. ఎంత మంది రైతులు సి.ఎం.ఆర్‌కు దాన్యం తరలించారు.ఎంత నగదు రావలసి వుంది,జాప్యం ఎక్కడ వంటి వివరాలను రాబట్టింది.పొలాలను పరిశీలించింది.ప్రవేటు డీలర్స్‌తో వేగలేక ప్రభుత్వాన్ని నమ్ముకొని దగాపడ్డ తమ కడగండ్లు దేవుడి కెరుకని రైతాంగం అదికారి ముందు గోడువెళ్ళబుచ్చుకున్నారు.కేవలం వ్యవసాయశాఖ,రెవెన్యూశాఖ అదికారుల నిర్లక్ష్యం వల్లనే తాము కన్నీరు కార్వాల్సి వచ్చిందని పాక్షిక రైతు జాబితాలో పేర్లు నమోదు కావడం తమకు శాపంగా మారిందని వారు విచారం వ్యక్తం చేశారు.దాన్యం తరలించి నేటికి ఆరు నెలలు కావస్తున్నా నగదు అందకపోవడంతో తమ పరిస్తితి అగమ్యగోచరంగా మారిందని వాపోయారు.పెట్టుబడికి తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం,ఇతరత్రాలు కలిపి పెనుభారమై బ్రతుకు మీద విరక్తి కలిగి పరిస్తితులు నెలకొన్నాయని రైతాంగం అమెకు విన్నవించుకున్నారు.తమ దీన స్తితిని గుర్తించి సత్వరమే విచారించి తగున్యాయం చేయాలని వేడుకున్నారు.ఆమె వెంట జలదంకి సొసైటీ ప్రసిడెంట్ కేతిరెడ్డి.రవిరెడ్డి,ఎం.పి.టి.సి సభ్యులు గొర్రిపాటి.యలమందారెడ్డి,ఆర్.బి.కె సిబ్బంది వున్నారు.

మద్యపాన నిషేదం అమలు చేయలేని జగన్

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం తాను అధికారంలోకి వస్తె దశలవారీగా మద్యపాన నిషే దం చేస్తానని హామీ ఇచ్చిన, దానిని నెరవేర్చలేని ముఖ్యమంత్రి ఏవరైనా ఉన్నారంటే అది జగనేనని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ ఏపీలో మద్యాన్ని ఒక సంజీవనిలా భావించి ప్రజల చేత తాగదిస్తున్నారని హేళన చేశాడు. దేశంలో ఇన్‌కమ్ ట్యాక్స్ వారు కొత్త రూల్ తీసుకొచ్చారని రూ.20వేలకు మించి ఎక్కడా క్యాష్ ట్రాన్స్‌యాక్షన్ చేయకుండా చేశారని, ప్రజలు జమా టో, స్విగ్గిలో కోనుగోలు చేసిన ఆన్‌లైన్ చేస్తున్నారని ప్రజలు చిన్న చిన్న వాటికి ఆన్‌లైన్ ట్రాన్స్‌యాక్షన్ ఉపయోగిస్తున్నా, ప్రభుత్వం మాత్రం మద్యం దుకాణాల్లో డబ్బును బస్తాల్లో తరలిస్తున్నారన్నారు. జగన్ ఇంటికి మాత్రమే బస్తాలు డబ్బులు ఎందుకు పోవాలన్న ఆలోచనతో జగన్‌లో సగభాగం తాము అన్న భావంతో నెల్లూరు రూరల్, నగర నియో జకవర్గ ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమా ర్‌యా దవ్‌లు కొత్త మద్యపాన పాలసీతో బార్ దుకాణాలకు వేలం పాటకు ఆహ్వానించారన్నారు. జిల్లా వ్యాప్తంగా 47బార్లకు వేలంపాటకు ఆహ్వానిస్తె అందులో 35 నగరానికి చెందినవన్నారు. ప్రాంతాన్ని బట్టి ఒకోక్క బారుకు రూ.1.40లక్షలు, రూ.1.70లక్షల వరకు కూడా టెండర్లు పిలిచారన్నారు. అనిల్‌కుమార్‌యాద వ్, శ్రీధర్‌రెడ్డిలు టెండర్ల దార్లను పిలిచి ఎవరు టెండర్ల వేయొద్దని మాకు చెప్పండి తక్కువ ధరలకు దుకాణాలు ఇప్పిస్తామని చెప్పి సిండికేట్ అయిన చోట రూ.40లక్షలకు వేలంపాటలో పాడడం జరిగిం దన్నారు. ఎమ్మెల్యేల మాట వినకుండా కొంతమంది స్వతహాగా వేలంపాటను పాడుకున్నవారికి లైసెన్సు లను ఇవ్వకుండా ఎమ్మెల్యే కార్యాలయానికి రూ. 20లక్షలు కడితేనే ఫైల్ మూవ్ అవుతుందని దీనికి బ్రోకర్లుగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరి స్తున్నారని వెల్లడించారు. ప్రజల ధనాన్ని జీతాలుగా తీసుకుంటూ ఎమ్మెల్లేలకు తొత్తులుగా పనిచేయడా నికి సిగ్గు లేదాని అన్నారు. మీ కళ్ళ ముందు ఇన్ని దారుణాలు, దుర్మార్గాలు జరుగుతుంటే కళ్లు మూసుకుని ఉన్నారా మీమీద ఏమి చెప్పడం లేదని, మీరు మంచి వారని సైలెంటుగా ఉన్నారని, జిల్లా అధ్యక్షుడిగా మీకు ఎ బాధ్యత లేదా అని వేమిరెడ్డి.ప్రభాకర్‌రెడ్డిని ఆయన ప్రశ్నించాడు. పాపాలు అరికట్టడం జిల్లా అధ్యక్షుడిగా మీ బాధ్యతని మీ మైనింగ్ కంపెనీల నికర విలువ ఎంతో అంత మొత్తాన్ని ఈ రెండేళ్ళలో శ్రీధర్‌రెడ్డి సంపాదించేశాడన్నారు. నెల్లూరు రూరల్‌లో జరుగుతున్న దారుణాలు రాష్ట్రంలో ఎక్కడ జరగడంలేదని ఒక్క అల్లీపురం అక్రమ లేఅవుట్‌లోనే ఇప్పటి వరకు 130 ప్లాట్లు అమ్మేశారని 100 ప్లాట్లకు అగ్రిమెంటు చేశారని ఈ విషయమై డీజీ స్టాంప్స్‌కి ఈ రోజే లేఖ రాస్తానని తెలిపారు. ఇకపైనా కలెక్టర్ చర్యలు తీసుకుని, ప్రజల కోసం పనిచేయాలని సూచించాడు. అక్రమ లేఅవుట్లలో ఎవరు ప్లాట్లు కొనవద్దని రేపటి రోజున ఇబ్బందు లకు గురి అవుతారని, ఇప్పటి వరకు కొని ఉన్న వారు డబ్బును తీసుకోవాలని సూచించారు. కొను గోలుదారులకు ఏమైనా ఇబ్బందులుంటే కలెక్టర్‌ని కలవాలని తెలిపారు. నాయకులు రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, ఊరందూ రు.సురేంద్ర బాబు, కాకి.ప్రసాద్, రాజానాయుడు, సాభిర్‌ఖాన్, మురళి, గుళపల్లి.భరత్‌కుమార్,దేవప్రసన్న పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శప్రాయం

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి..స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శప్రాయమని..భావితరాలు వారు చూపిన బాటలో పయనించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని మంగళవారం నెల్లూరు మద్రాస్‌బస్టాండ్ వద్ద వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కలెక్టర్ అనంతరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలిముఖ్యమంత్రిగా..స్వాతంత్ర్య సమరయోధులుగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. చిన్నప్పటినుండి ఆయన దేశం కోసం చేసిన త్యాగం, చూపిన ధైర్యం. స్థైర్యం తలమానికమన్న చక్రధర్‌బాబు ఆనాటి సైమన్ కమీషన్‌కు ఎదురునిలబడి తనను కాల్చమంటూ గుండె చూపారన్నారు. న్యాయవాద వృత్తిని పక్కనపెట్టి స్వాతంత్ర సమరంలో పాల్గొన్న ఆంధ్రకేసరి ఆశయాలను, జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జిల్లావ్యాప్తంగాఅనేక కార్యక్ర మాలను నిర్వహించుకోవడం దేశవ్యాప్తంగా జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, డిఆర్వో వెంకటనారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహేష్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, బీసీ కార్పోరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి,

డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, సమగ్రశిక్ష ఏపిడీ ఉషారాణి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, మైనారిటీ సంక్షేమశాఖాధికారి హమీద్, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజలు సంతృప్తిచెందేలా స్పందన అర్జీల పరిష్కారం

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలను పరిష్కరించాలని ఆయా సమస్యలను పరిష్కరించి ...అర్జీదారులతో ఫోటో దిగి స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యా లయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు స్పందన కార్యక్రమంలో ఇచ్చే అర్జీల పరిష్కారానికి అతంత్య ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా సత్వరమే పరిష్కారమార్గం చూపాలన్న ఆయన అర్జీలు పునరా వృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి అర్జీదారులతో ఫోటో దిగి స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ-వార్డు సచివాలయాలలో ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు నిర్వహించే స్పందన, ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండలస్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పర్యవేక్షించాలన్న సీఎం ప్రత్యే కంగా ప్రతి బుధవారం స్పందన అర్జీలపై కలెక్టర్లు సమీక్షించాలన్నారు. ఇక సచివాలయ భవనాలు. .రైతు భరో సాకేంద్రాలు..డిజిటల్ లైబ్రరీలు..వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్ భవనాల నిర్మాణాలలో పురోగతి సాధించాలన్న

ముఖ్యమంత్రి జగనన్న ఇళ్ల నిర్మాణాలలో దశలవారీగా పురోగతి కనపడాలన్నారు. అదేవిధంగా నాడు-నేడు పథకం కింద పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలన్న ముఖ్యమంత్రి జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కింద జరుగుతున్న రీసర్వేనను అక్టోబర్ 2 నాటికి పూర్తిచే యాలన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో అమలుచేయనున్న నేతన్ననేస్తం..సెప్టెంబర్ నెలలో అమలుచేయనున్న వైఎస్ఆర్ చేయూత పథకాలకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్న జగన్మోహన్‌రెడ్డి ఆయా పథకాలకు అర్హులైన వారి జాబితాలను సచివాలయాలలో ప్రదర్శించాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వుంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, డిఆర్వో వెంకటనారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్ట ర్ మహేష్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, బీసీ కార్పోరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, సమగ్రశిక్ష ఏపిడీ ఉషారాణి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, మైనారిటీ సంక్షేమశాఖాధికారి హమీద్, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హను మాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఇందుకూరుపేట ఆగష్టు 23 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం గంగప ట్నం గ్రామంలో ఈనెల 24న ఉదయం 10 గంటలకు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కోవూరు వారి ఆధ్వర్యంలో దూడలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యాధికారి ఏడి డాక్టర్ మురళీకృష్ణా తెలి పారు.ఈ పోటీలో పాల్గొన్న రైతులకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలి పారు.అలాగే స్వర్ణభారతి ట్రస్టు మండవ పౌండేషన్ మరియు హనుమం త´నాయుడు సహకారంతో ఉచిత మెగా పశువైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలి పారు.ఈ శిబిరంలో పశువులకు అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయనున్నట్లు తెలిపారు .కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంధంగా పాఠశాల మూసివేత

కలువాయి ఆగష్టు 23 ప్రభాతవార్త రాజస్థాన్ రాష్ట్రంలో జరిగినటువంటి 9 సంవత్సరాల దళిత విద్యార్థి ఇంద్రా మేద్వాల్‌హత్యను నిరసిస్తు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు మండలంలో స్వచ్ఛంధంగా అన్ని పాఠశాలలు మూసి వేయడం జరిగిందని ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షులు దండు భార్గవ్ మాదిగ తెలిపారు.ఈ సంద ర్భంగా ఎంఆర్‌పిఎస్,ఎంఎస్ఎఫ్, విద్యార్థి విభాగం నాయకులు మంగళవారం మండల విదా ్యశాఖాధికారి సుదీర్‌బాబును కలిసి అదే విధంగా బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జనార్దన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దండు భార్గవ్ మాదిగ,డివి రమణ,ఎస్ నరసింహులు,డి రాజా,భరత్,రాము,ఎంఎస్ఎఫ్ విద్యార్థి విభాగం డి రవి, ఎం రాజ్‌కుమార్,నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గూటూరు మురళి కన్నబాబు జన్మదిన వేడుకలు

సంగం ఆగష్టు 23 ప్రభాతవార్త సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో తెలుగుదేశం నాయకులు ఎస్‌కె ఆసిఫ్,ఎన్ పెంచలయ్య, పఠాన్,పయాజ్, సంగం మండలం టిడిపి కో ఆర్డినేటర్ గువ్వాడిచంద్రశేకర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ సినియర్‌నాయకులు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ ఆకార్యక్రమంలో ముఖ్య అతిదులుగా జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్‌గౌడ్, టిడిపి నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి పాల్గొని కేకును కట్ చేశారు.ఈకార్యక్రమంలో జెండాదిబ్బ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్‌కె ఖుద్దూస్, పటాన్‌ఖాసీం,గువ్వాడి వేణుబాలు, ఎస్‌కె రషీద్, పి నరసింహరావు, రాజేష్, లక్ష్మీకాంత్,ఎస్‌కె మొహమ్మద్, సుబాన్, మదు,హరి,హనీఫ్, టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కళుగోళ శాంభవి అమ్మవారికి సారెతో మహిళల ఊరేగింపు

కావలి, ఆగస్టు 24 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసి యున్న గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారికి శ్రావణ మంగళవారాన్ని పురస్కరంచుకొని పట్టణంలోని మహిళలు ఊరేగింపుగా అమ్మవారికి సారె తీసుకొని వెళ్లారు. పట్టణంలోని శ్రీ భ్రమరాంబిక సేవా సమితి, వాసవీ వనితా లెజండ్స్, ప్రసన్న వెంకటేశ్వర భజన మండలి, పట్టణంలోని మహిళలు సంయుక్తంగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి సారెతో వెళ్లారు. స్థానిక ఉత్తరంపేట పట్టాభిరామ స్వామి దేవస్థానం నుండి మహిళలు సారెతో వెళ్లారు. అక్కడి నుండి పోలేరమ్మ, గంగమ్మలను దర్శించుకొని కళుగోళ శాంభవి ఆలయానికి వెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి వాసవీ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి మాట్లాడారు. కావలి పట్టణ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మహిళలందరం ప్రత్యేకంగా సారెతో గ్రామదేవత కళుగోళ శాంభవి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్కడ మహిళ గౌరవించబడుతుందో ఆ ప్రాంతంలో అంతా శుభంగానే జరుగుతుందన్నారు. వివిధ సంస్థలకు చెందిన మహిళలందరం కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు.

కావలిలో విద్యాసంస్థల బంద్

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి పట్టణంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలు మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పి.సునీల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పెంచల నరసింహం తదితరులు మాట్లాడారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నేటికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందలేదన్నారు. ప్రభుత్వం చేపట్టిన 3,4,5 తరగతుల విలీన ప్రక్రియని వెంటనే నిలిపివేయాలన్నారు. జివో 77ని రద్దు చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని నివారించాలన్నారు. విద్యాసంస్థల బంద్‌ను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను పంపి విద్యార్థి యువజన సంఘాల నాయకుల్ని ఇళ్ల వద్దే అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు టి.అజయ్‌కుమార్, సూర్యప్రకాష్, వి.సాయికుమార్, రాజేష్, రాకేష్, డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణమోహన్, పి.శ్రీనివాసులు, మోతే సాయి, కోటేశ్వరరావు, భోగిశెట్టి హరి, టి.నరేష్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

కరుణాకర్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త కావలి పట్టణం లోని ముసునూరు దళితవాడకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటోందని కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కందే శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కరుణాకర్ నివాసానికి ఈ ఇద్దరు అధికారులు వెళ్లి మొదటి విడతగా 4 లక్షల 12 వేల 500 రూపాయలు దుగ్గిరాల నిరూష్ బ్యాంక్ అకౌంట్‌కు జమ చేసినట్లు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు ఈ నగదు అకౌంట్‌లో జమ చేశామన్నారు.కరుణాకర్ భార్యకు నెలకు 5 వేల రూపాయలు పెన్షన్, వారి పిల్లలకు 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యను కల్పిస్తున్నామన్నారు. నాలుగు సెంట్ల నివేశ ఇంటి స్థలాన్ని, మూడు నెలలకు సంబంధించిన నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే మూడెకరాల భూమిని, మృతుడి భార్య దుగ్గిరాల నిరూష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. మందాటి చెరువులో పెంచిన చేపల్ని అమ్ముకొని అప్పులు తీర్చుకోమని చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి అట్రా సిటీ చట్టం ద్వారా రావాల్సిన సదుపాయాలన్ని త్వరలోనే వారి కుటుంబానికి చెందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, దళిత పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నేలం నాగేంద్రరావు, రాష్ట్ర దళిత నాయకులు దాసరి బాలకృష్ణ, చిట్టేటి చంద్రయ్య, దాసరి శివాజీ, దాసరి వెంకట్రావు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

చేజర్ల,ఆగస్ట్23,ప్రభాతవార్త: చేజర్ల మండలం నాగులవెలటూరులో భగవాన్ శ్రీవెంకయ్యస్వామి ఆరాధనోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నాగులవెలటూరుకు చెందిన డాక్టర్ తాళ్ళూరు రమ ణయ్య ఆధ ్వర్యంలో ఈ వైద్యశిబిరాన్ ్న నిర్వ హిం చారు. ఆయన సతీమణి తాళ్ళూరి సుజాతమ్మ సహ కారంతో ఈవైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రతి ఏ టా వెంకయ్యస్వామి స్వగ్రామమైన నాగులవెల టూ రులో తమ గ్రామ ప్రజలకు మంచి వైద్యసేవలు అం దించాలన్న సదాశయంతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పా టు చేసినట్లు డాక్టర్ రమణయ్య తెలిపారు. కీళ్ళు, ఎముకలకు సంబంధించి డాక్టర్ పి.రామానాయుడు, గర్భకోశవ్యాధులకు సంబంధించి డాక్టర్ రేష్మ, చిన్నపిల్లల వైద్యానికి సంబంధించి డాక్టర్ సునీల్ రాహుల్, చర్మవ్యాధులకు సంబంధించి డాక్టర్ ఎస్.శ్వేత, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వివేక్‌లు వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు వైద్యసేవలు అందజేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఏవైనా పెద్ద సమస్యలుంటే నెల్లూరులో తమ ఆసుపత్రిలో ఉచిత వైద్యసేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తమ గ్రామ ప్రజల పట్ల అంకితభావంతో అందరికి మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న సదాశయంలో వైద్యశిబిరాన్ని ఏర్పా టు చేసిన వైద్యబృందాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త వేలూరి కేశవచౌదరి శాలువాలు, బొకేలాతో సన్మా నించారు. నాగులవెలటూరు సర్పంచ్ మస్తానయ్య, తిరుపతినాయుడు, ఇందుశేఖర్‌నాయుడు, నాగభూ షణం, వేణు, బెల్లం వెంకటరత్నం తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.

ఘనంగా వెంకయ్యస్వామి ఆరాధన

చేజర్ల,ఆగస్ట్23,ప్రభాతవార్త: చేజర్ల మండలం లోని గాలిపాళెం, నాగులవెలటూరు, పుల్లనీళ్ళపల్లిలో వెంకయ్యస్వామి ఆరోధనోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. వెంకయ్యస్వామి స్వగ్రామం అ యిన నాగులవెలటూరులో ఆరాధనోత్సవాలు ఘ నంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూ జాదికార్యక్రమాలు నిర్వహించారు. గాలిపాళెంలో వై కుంఠదామం పీఠాధిపతి శ్రీహరి చినవెంకయ్యస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఉద యంపతాకావిష్కరణ, పూజాది కార్యక్రమాలు, అన్న దానం, వైద్యశిబిరాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పుల్లనీళ్ళపల్లిలో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నా యుడు ఆధ్వర్యంలోను ఆరాధనోత్సవాలు జరి గాయి.మండలంలోని అన్ని గ్రామాల్లోను వెంక య్య స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

పంటలకు ఈ-క్రాప్ ముఖ్యం

చేజర్ల,ఆగస్ట్23,ప్రభాతవార్త: మండలంలోని రైతు లు పంటలను సాగుచేసే సమయంలో ఈ-క్రాప్ బు కింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని పొదలకూరు ఎడిఎ కె.శివనాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బోడిపాడులో ఉన్న పత్తిపంటను పరిశీలించారు. పత్తి, నిమ్మ లాంటి అన్ని రకాల పంటలను సాగుచేసే సమయంలో ఈ-క్రాప్ నమోదు చేయించడం వలన పంటను నష్టపోయిన రైతులకు భీమా సౌకర్యం వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఆయా గ్రామాల్లోని రైతుభరోసాకేంద్రాల్లో ఈక్రాప్‌ను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు . ఈకార్యక్రమంలో చేజర్ల వ్యవసా యాధికారి శశిధర్, బోడిపాడు సర్పంచ్ బోయిళ్ళ బలరామిరెడ్డి, ఎఇఒ వెంకటేశ్వర్లు, విఎఎ మమత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

సంగం ఆగష్టు 23 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని తహసిల్దారు కార్యాలయంలో ఆం ధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు.టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి తహసిల్దారు జయవర్ధన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుజాతి గర్వించదగ్గ మహానీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని ఆయన కొనియాడారు.నేటి తరం వారు ఇలాంటి నాయకుల్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో డిపూ ్యటి తహసిల్దారు ప్రసన్నలక్ష్మీ,ఆర్ఐ,విఆర్‌లు పాల్గొన్నారు.

గంగపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

లింగసముద్రం, ఆగష్టు 23, ప్రభాతవార్త మండలంలోని తిమ్మారెడ్డిపాలెం సచివాలయ పరిధిలో శింగరపాలెం గ్రామంతో పాటు గంగపాలెం గ్రామ పంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొ న్నారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాలు అందరికి అందుతున్నాయా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం 368 కుటుంబాలను నేరుగా కలసి సంక్షేమ కరపత్రాలను అందించారు. అలాగే మిగిలిన 730 గృహాలను మంగళవారం కలసి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తహశీల్దార్ ఆర్.బ్రహ్మ్మ, ఎంపీడీఓ కే.శ్రీనివాసులు, నాయకులు కేసంరెడ్డి కృష్ణారెడ్డి, పి.తిరుపతిరెడ్డి, వి.కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు ఒంటేరు శ్రీనివాసులు, మల్లిఖార్జున, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరేపల్లి గ్రామంలో తోటబడి- శిక్షణా కార్యక్రమం

ఉలవపాడు రూరల్, ఆగష్టు 23, ప్రభాతవార్త ఉలవపాడు మండలం లోని వీరేపల్లి గ్రామంలో తోటబడి- శిక్షణ కార్యక్రమం మామిడి పంట, కోత అనంతరం యాజమాన్య పద్ధ తుల ఈ ఆగష్టు నెలలో తీసుకో వా ల్సిన సస్యరక్షణ చర్యలు మామిడి రైతులకు వివరించడం జరిగింది. ఈ తోటబడి కార్యక్రమం ఆర్‌బీకే పరిధిలో వీరేపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉద్యాన అధికారిణి బి.జ్యోతి, ఆర్‌బీకే శ్రీచరిత, ఏఏబీ సభ్యులు కే.శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఆనాడు అదనపు తరగతి గదులు పథకం, ఈనాడు ' నాడు -నేడు'

కొడవలూరు ఆగష్టు 23 ప్రభాతవార్త తెలుగుదేశం ప్రభుత్వంలో అదనపు తరగతి గదులు పథకం, ఈనాడు ప్రభుత్వంలో ' నాడు -నేడు' పథకం ద్వారా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు తెలుగుదేశం పారీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం, నార్తురాజుపాలెంలోని పి.ఎస్.ఆర్ కాళ్యాణ మండపం నందు మంగళవారం తెలుగుదేశ పార్టీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి హాజరు అయినారు. ఈ సమావేశంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్క అవకాశం అంటూ పదవిలోకి వచ్చి ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం పరిపాలన దుర్మార్గంగా, అవినీతితో ముందుకు పోతున్నారన్న విషయం ప్రజలు గమనిస్తున్నారు అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం నాడు -నేడు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమాని ద్వారా మా తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పరిపాల కంటే గొప్పగా విద్యా వ్యవస్థని ముందుకు తీసుకొని వెళుతున్నారు అని అనుకున్నాం, కాని జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు శ్రీకారం చుట్టారని విమర్శించారు.ఈ ప్రభుత్వం జివోలు నెంబరు 84, 85, 117ను తీసుకొని రావడం వలన విద్యార్థుల భవిషత్‌తో చెలగాటం అడుకుంటుందని తెలిపారు. ఈ కారణంగా ఈ జీవోల కారణంగా పేద విద్యార్థలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అవేదన తెలిపారు. కాబ్బటి ఈ మూడు జీవోలను రద్దు పరిచి యదావిధిగా పాఠశాలలను కొన సాగించాలన్నారు. ఈకార్యక్రమంలో

మండల పార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి,ఉపాధక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల క్రిష్ణ చైతన్య, పోలంరెడ్డి , చెక్కా మధన్‌మోహన్, నాశ్యం ప్రసాద్, ఎపిటీసి రాజేంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చిలో ఎస్ఎఫ్ఐ బంద్

బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త: భారత విద్యార్థి పెడరేషన్ విద్యార్థుల సమస్యలపైన చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ మంగళవారం బుచ్చిరెడ్డిపాళెంలో విజయవంతంమైంది. మండలంలోని కొన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.ఎస్ఎఫ్ఐ నాయకులు కొన్ని పాఠశాలలను మూయించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతు నూతన విద్యా విధానం వెంటనే రద్దు చేసి 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనాన్ని ఆపాలి అని డిమాండ్ చేశారు. ప్రబుత్వం తీసుకొని వచ్చిన జీవోలు 84,85,117,128 జీవోలను రద్దు చేయాలని పేర్కున్నారు. ఈ విద్యా సంవత్సరం విదా ్యకానుక, యూనిఫారాలు పూర్తి స్థాయిలో అందించలేదని మిగిలిన వారికి కూడా వెంటనే అందించాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్,కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలి అని విద్యాదీవెన వసతి దీవెన పథకాలు అందరికి అందేలా చూడాలని పేర్కున్నారు. జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేయాలని పీజులు విదా ్యర్థులకు పూర్తిగా చెల్లించాలని అన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి బైజూస్ బప్పందాన్ని రద్దు చేయాలని అన్నారు. పాఠశాలల విలీనంతో అధికంగా పెరిగే విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతాన్ని తగ్గించాలన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, షాన్‌వాజ్, అఖిల్,భాషా,కళ్యాణ్, సాత్విక్, అంజన్,నవీన్, విజయ్‌భాను, ఫాజిల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

కెజిబి బాలికలకు ఉచిత దంత పరీక్షలు

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కావ ముసునూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సూచనలతో అదే వైద్యశాలకు చెందిన దంత వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ వినయ్‌బాబు బాలికలకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం జిల్లా కోఆర్డినేటర్ సి.హెచ్.ఉషారాణి సలహా మేరకు విద్యాలయంలోని 280 మంది బాలికలకు ఉచితంగా దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ వినోద్‌బాబు మాట్లాడుతూ విద్యార్థినులు దంతాలపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి రోజు రెండు పర్యాయాలు దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. బాగా చదివి విద్యాలయానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఇటీవల కెజిబి విద్యాలయం విద్యార్థినులు 19వ ఛాంపియన్‌షిప్ పోటీలలో రోప్ జంప్‌లో ఏకదాటిగా 36 గంటలు ఆడి ప్రపంచ రికార్డు సాధించడం గర్వకారణమని రాబోవు రోజుల్లో మరెన్నో పతకాలు సాధించాలని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా కోరారు. ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ ప్రభాకర్‌నాయుడుకి ప్రిన్సిపాల్ సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, హెప్సిబా సైమన్, రాజేశ్వరి, శ్రీవాణి, ప్రమీల, ఎఎన్‌యం అనిత, పిఇటి, వైద్యశాల పిఆర్వో ఆనంద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

టి.డి.పిలో భగ్గుమన్న విభేదాలు

వరికుంటపాడు,ఆగస్టు23,ప్రభాతవార్త: వరికుంటపాడు మండలంలో నిన్నటిరోజు జరిగిన మాజీ శాసనసభ్యుడు బొల్లినేని.రామారావు పర్యటన తెలుగుదేశం పార్టీలో విభేదాలను రాజేశాయి. బొల్లినేని పర్యటనలో పాల్గొన్న ఉదయగిని నియోజకవర్గ మహిళా ప్రధానకార్యదర్శి మాగంటి.శాంతి, మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన.శ్రీకాంత్‌యాదవ్ అవమాన పరచారని అనంతరం రెండువర్గాల మధ్య జరిగిన వాట్సప్ సంభాషణ తీవ్ర స్తాయికి చేరి మండళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించి తమ అసమ్మతిని తెలియజేశారు.శ్రీకాంత్‌పై విమర్శలు గుప్పించారు.తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి మాగంటి మాలకొండయ్య మాట్లాడుతూ మండలంలో బొల్లినేని వచ్చినా ఏకార్యక్రమం జరిగినా ఆనలుగురు నాయకులే కనిపిస్తున్నారు తప్ప ఇతరకార్యకర్తలు గాని నేతలు గాని కనిపించడంలేదని,పార్టీ పటిస్టతను దిగదార్చుతున్నారని అన్నారు.శ్రీకాంత్ యాదవ్ ఒమహిళా నేతను జిల్లా నేత అయిన తనను అసభ్యపదజాలంతో దూషించడం దమ్ముంటే తేల్చుకుందాంరా అంటూ అనడం పార్టీ పటిస్టతకు బంగం కలిగే అవకాశం వుందని గత సర్పంచ్ ఎన్నికల సమయంలో వై.సి.పి నేతలతో కుమ్మకై కనియంపాడు గ్రామంలోతెలుగుదేశం వారు ఇచ్చిన డబ్బును తాసుకొని వై.సి.పిక ఓట్లు వేయించారన్నారు.గత ప్రభుత్వ హయాంలో సి.సి రోడ్ల నిర్మాణం పాఠశాల భవనాల నిర్మాణంలో అవినీతికి పాల్పడిన ఘనత నీదని మాకు పదవులు యిచ్చింది జిల్లా నేతలు బొల్లినేని రామారావని మాపదవులు తొలగించడానికి నువ్వెరని ప్రశ్నించారు.ఒంటెద్దు పోకడలు మార్చుకోవాలని హితవు పలాకారు.మకు కావలసింది తెలుగుదేశం పార్టీ అదికారంలోకి రావడం,ఉదయగిరి నియోజకవర్గంలో బొల్లినేని రామారావును ఎం.ఎల్.ఎగా గెలిపించడమే తప్పా పదవులు కోసం,పనులకోసం ప్రాకులాడే నేత లము మేముకాదన్నారు.వెంటనే బొల్లినేని రామారావు జిల్లానేతలు స్పందించి శ్రీకాంత్‌ను పార్టీనుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో గ్రమపార్టీ అద్యక్షుడు పావులూరి వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ భూమయ్య,నేతలు గుమ్మళ్ళ.నాగేశ్వరరావు,ఏనుగంటి.నరేంద్ర,మాదవ్,బాలయ్య,బాలరాజు,నాదేండ్ల.నారయ్య,అజయ్,మాల్యాద్రి,మదన్,మాగంటి.కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుపై దాడి- 15 మద్యం సీసాలు, నిందితుడు అరెస్టు

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : కోవూరు మండలం నేతాజీ నగర్ సమీపంలో 15 మద్యం సీసాలు కలిగి ఉన్న జి. రత్నయ్య అనే వ్యక్తిని అరెస్టు ఏసి కోర్టులో హాజరు పరచినట్లు ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.- ఇసుక ట్రాక్టర్ సీజ్ కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామం నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్ స్టేషన్‌కు తరలించారు.

వావిళ్ల గ్రామంలో సంక్షేమ కార్యకలాపాలపై సమీక్ష

విడవలూరు ఆగష్టు 23 ప్రభాతవార్త: విడవలూరు మండల వావిళ్ల గ్రామ సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య అమ్మఒడి ప్రభుత్వ సంక్షేమపథకాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వాలింటర్లందరు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతు వాలింటర్లు అందరు ప్రభుత్వం తమకు అప్పజెప్పిన పనిని బాద్యతగా భావించి పనిచేస్తున్నారని ఇంకా బాగా పనిచేస్తు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొని రావాలని సూచించారు.వాలింటర్లకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. సచివాలయంలో ఆధార్‌కేంద్రం ఉందని ప్రజలందరికి తెలియజేసి ఆ సమస్యల నుండి శాశ్వతమైన పరిష్కారం కలుగులాగా ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని కోరారు.

వైవవంగా పల్లకి సేవ

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను నాగవల్లి పత్రాలతో పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సాయం కృష్ణచైతన్య-శ్రావణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

ఆయుర్వేదాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : మొండి జబ్బులను సైతం నయం చేసే ఆయుర్వేద మందులను ప్రజలు వాడుకోవాలని కోవూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న గ్రామ సచివాలయం -2లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద మందులు వాడడం వలన అనేక జబ్బులు నయం చేయవచ్చన్నారు. ఈ మందులు వాడడం వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి లేదన్నారు. ఆయుర్వేదంలో ఎన్నో చిట్కాలు ఉన్నాయని, వాటిని ప్రజలు అనుసరిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా ఎముకల పుష్టికి సంబంధించిన అనేక ఔషదాలు కూడా ఆయుర్వేదంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, సచివాలయ కార్యదర్శి చందన, ఆయుర్వేద సిబ్బంది ఉన్నారు.

రెండు సవర్ల వెండి నగలు అపహరణ

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : కోవూరులోని కోనేటికయ్యలు ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు పి. పెంచల నరసింహులు ఇంట్లె రెండు కిలోల వెండి వస్తువులు సుమారు 16 గ్రాముల బంగారాన్ని అపహరించుకుపోయారు. పెంచల నరసింహులు శనివారం సాయంత్రం నెల్లూరులో కుటుంబంతో సహా పెళ్లికి వెళ్లి సోమవారం రాత్రి వచ్చారు. అప్పటికే ఇంట్లోని తాళాలు పగలకొట్టి బెడ్‌రూమ్‌లోని వస్తువులు అన్నీ చిందరవందరగా పడవేసి సుమారు రెండు కేజీలు ఉండే వెండి కంచాలు, వెండి పంచ పాత్ర, పూజలకు వడే పేట్లతో పాటు 16 గ్రాముల బంగారు నగలను అపహరించుకుపోయారని ఈ మేరకు బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు పరిశీలించి ఈ మేరకు కేసు నమోదు చేశారు.

24న రైల్వే స్టాండింగ్ కమిటీ బిట్రగుంటకు రాక

బిట్రగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే రన్నింగ్ రూమ్, తదితర కార్యాలయాల్ని తనిఖీ చేసేందుకు డివిజనల్ ఎడిఆర్‌యం ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల బృందం బిట్రగుంటకు రానున్నట్లు రైల్వే వర్గాలకు మంగళవారం అధికారికంగా సమాచారం అందింది.

ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటా

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త: ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, అన్ని వేళలలో తోడుంటానని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విష్ణు అనుచరులతో కావలి పట్టణంలోని అన్నపూర్ణ క్లాత్ మార్కెట్‌లో వస్త్ర వ్యాపారస్తులు, గుమస్తాల్ని కలిసి పేరుపేరున పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఫోన్ చేస్తే మీ దగ్గరకు వాలిపోతానన్నారు. కావలిలో అందరికి అందుబాటులో వుంటానన్నారు. వస్త్ర వ్యాపారస్తులు, గుమస్తాలు విష్ణువర్ధన్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు. ఆయన వెంట అనంతరాజు బాలకృష్ణంరాజు, గోసాల గోపాల్‌రెడ్డి, సర్దార్ కిర్మాణి, నాగసూరి సురేష్, శేఖర్‌రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తలారి వెంకన్న, బిజ్జం వేణుగోపాల్‌రెడ్డి, పూనూరు మురళీధర్‌రెడ్డి, దద్దాల ప్రభాకర్ గౌడ్, శరత్‌రెడ్డి, మద్దులూరు కొండయ్య, జ్వాలా చంద్ర,కోసూరి గోపాల్, ప్రభాకర్‌రెడ్డి, రాంబాబు, రమేష్, ఎస్.కె.కాలేషా, రఫీ, గోపీకృష్ణ, బత్తల నాగేశ్వరరావు, రమేష్, సుశీల, చిలక మనోహర్, ఎరట రమేష్, వంటేరు ప్రసాద్, గుర్రం మల్లికార్జున చౌదరి, దద్దాల వెంకట స్వామి, అడపాల నిఖిల్, అప్పల కళ్యాణ్‌చక్రవర్తి, తిరుమలరెడ్డి, దద్దాల వెంకట కృష్ణ, శ్రీనివాసులు, మహేష్, చెంచుగానిపాళెం ప్రజలు పాల్గొన్నారు.

మెగ్వాల్ మృతికి నిరసనగా బంద్

వింజమూరు,ఆగస్ట్23,ప్రభాతవార్త: రాజస్థాన్‌లోని ఇంద్రకుమార్ మెగ్వాల్ అనే విద్యార్థి మృతికి నిరసనగా ఎంఎస్‌పి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పాఠశాలలను మూయించారు. అనంతరం ఎంఎస్‌పి జిల్లా నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్నా నేటికీ కులవివక్ష దేశాన్ని వీడలేదన్నారు .కులమనే కుళ్ళులో సమాజం నడుస్తుందనేందుకు నిదర్శనమే దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్ హత్య అన్నారు. ఇలాంటి ఘటనలపై దేశ ప్రధాని నరేంద్రమోడి స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాదిగ పిలుపుమేరకు విద్యాసంస్థల బంద్ చేపట్టామన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజనులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. కాలం మారుతున్నా పాలకుల తీరు మారలేదన్నారు. ఇకనైనా ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుమలేశ్ మాదిగ, గంగపట్ల వెంగళరావ్, గంగపట్ల ప్రసన్న, గంగపట్ల పెంచలయ్య, గంగపట్ల సాయి, గంగపట్ల మాలకొండయ్య, గంగపట్ల మదన్, గంగపట్ల బాలవెంగయ్య, గంగపట్ల నవీన్ , గంగపట్ల బాలాజి, గంగపట్ల వెంగళరావ్, సి.హెచ్.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌చెక్‌పోస్ట్ రూమును ఢీకొన్న గుర్తుతెలియని వాహనం

మర్రిపాడు, ఆగస్ట్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని నెల్లూరు-కడప సరిహద్దు ప్రాంతంలో గల పోలీస్ చెక్‌పోస్ట్ రూమ్‌ను సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో రూమ్ ముందుభాగం పూర్తిగా దెబ్బతిని గోడలు నెర్రెలు బారాయి. మంగళవారం కడపజిల్లా బసాపురం టోల్‌ప్లాజాకు సంబంధించిన హైవేపెట్రోలింగ్ సిబ్బంది , ఎఎస్ఐ మోహన్‌బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించి రోడ్డుమీద పడి ఉన్న గోడలను తొలగించారు. పోలీస్‌రూములో టమోటా లోడుతో కడప నుంచి నెల్లూరుకు వెళుతున్న బొలెరో వాహనం ఢీకొన్నట్లు సమాచారం.

దుగ్గిరాల కరుణాకర్ కుటుంబానికి న్యాయం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త: ముసునూరులోని దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని, మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. బిజెపి నెల్లూరు జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు దర్శిగుంట వాసు ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నేతలు కరుణాకర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. విగ్రహం ముందు వినతి పత్రం పెట్టారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడారు. వైసిపి మూడేళ్ల పాలనలో దళితులపై అరాచకాలు, దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. కట్టడి చేయడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అనుచరులు ఈ నియోజకవర్గంలో విచ్చల విడిగా దౌర్జన్యాలు చేస్తూ అన్ని వర్గాల వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన శ్రీశైల దేవస్థానం బోర్డు సభ్యుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దేవస్థానం బోర్డు మెంబరుగా తొలగించాలన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో ప్రత్యక్షంగా అరాచకాల్ని ప్రోత్సహిస్తూ నిందితులను కాపాడుతున్నారన్నారు. ఈ ఇద్దరు వైసిపి నేతల్ని వెంటనే అరెస్ట్ చేయకపోతే బిజెపి పెద్ద ఉద్యమం చేపడుతుందని హెచ్చరికలు చేశారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.కుటుంబంలో కోరిన వారికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్రె శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బ్రహ్మానందం, రాష్ట్ర నమోగంగ కన్వీనర్ మిడతల రమేష్, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సాల్మన్‌రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురవయ్య, జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, పరుసు వెంకటేశ్వర్లు, పైడిమాని ఆదినారాయణ, కన్యాపూరి శ్రీనివాసులు, మాధవరావు యాదవ్, మందా కిరణ్‌కుమార్, వాయుగండ్ల సుధీర్, అక్కిలిగుంట జీవ, కూరకుల సవీంద్ర, లక్కరాజు భాస్కర్, లింగాల ప్రసాద్‌రెడ్డి, జలదంకి విజయ్‌కుమార్, తూమాటి తిరుపతి స్వామి, మందా కోటేశ్వరరావు, జలదంకి విజయకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

దుగ్గిరాల ఆత్మహత్యకు కారకులైన వైకాపా నేతలపై చర్యలు తీసుకోవాలి

వింజమూరు,ఆగస్ట్23,ప్రభాతవార్త: కావలికి సమీపంలోని ముసునూరు కాలనీకి చెందిన దళితయువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వైఎస్ఆర్‌సిపి నాయకులపై కఠినచర్యలు తీసుకోవాలని మంగళవారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు డిమాండ్ చేశారు. స్థానిక బంగ్లాసెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బొల్లినేని రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రతిరోజూ ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలపై పదే పదే దాడులు జరుగుతున్నా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. గతంలో కోవిడ్ సమయంలో మందుల సరఫరా పై ప్రశ్నించి డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా చిత్రీకరించి అతను చనిపోయేలా చేసిన ప్రభుత్వం అన్నారు. ఎన్నడూ లేని విధంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు వారికి ఎదురుతిరిగిన చోట దాడులకు తెగబడుతూ ప్రజలను భయభ్రాంతుల్ని చేస్తున్నా రన్నారు. ఇటీవల నెల్లూరు సమీపంలో ఉదయగిరి నారాయణ అనే దళిత యువకుడిని పోలీసులు చిత్రహింసలకు గురిచేయడంతో మృతిచెందిన సంఘటన మరువకముందే ముసునూరుకు చెందిన కరుణాకర్‌ను వైకాపా నేతలు పెట్టిన ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరుణాకర్ రెండు చేపల చెరువులను సబ్‌లీజుకు తీసుకొని ఎక్కువ మొత్తం పెట్టుబడి పెట్టి చేపల పెంపకం చేపట్టాడన్నారు. కానీ చేపలను పట్టుకునేందుకు వీలులేదంటూ వైఎస్ఆర్‌సిపికి చెందిన కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, వారి అనుచరులు వేధిస్తుండడంతో వారి వేధింపులను తాళలేకనే కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయనడానికి ఇవే నిదర్శనమన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులే కేసులు పక్కదారి పట్టేలా చేస్తున్నా రన్నారు . కరుణాకర్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకొనకుంటే పెద్ద ఎత్తున టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ,ఎస్టీ , బిసి, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఉదయగిరి నుండి పెద్ద ఎత్తున పాదయాత్ర చేపడతామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఎన్‌డిసిసి బ్యాంక్ డైరెక్టర్ యారం కృష్ణయ్య, ఉదయగిరి మార్కెటకమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, సొసైటీ మాజీ చైర్మెన్ గొంగటి రఘునాధరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీను, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వర్ణ కొండయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు గంగపట్ల వెంగయ్య , ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు మహబూబ్‌బాషా, టిడిపి ప్రధాన కార్యదర్శి అంకి పెద్దయ్య, నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి, గురజాల వాసునాయుడు , తిరుపతాచారి , చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, నరేంద్ర, నాయకులు పాల్గొన్నారు .

ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

వింజమూరు,ఆగస్ట్23,ప్రభాతవార్త: వింజమూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ స్వరూపరాణి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించే నాయకుడు టంగుటూరి అన్నారు. తెలుగువారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుల్లో టంగుటూరి ఒకరన్నారు. బారిస్టర్‌గా న్యాయవాది వృత్తిలో సంపాదించిందంతా స్వతంత్ర పోరాటంకోసం వినియోగించిన త్యాగశీలి ప్రకాశం పంతులని కీర్తించారు. స్వేచ్ఛ, స్వతంత్రతను ప్రజల్లో పెంపొందించేందుకు సొంతంగా స్వతంత్ర అనే పత్రికను నడిపిన తొలితరం జర్నలిస్ట్ అని ఆమె కొనియాడారు. టంగుటూరి ప్రభావం కేవలం తెలుగువారికే పరిమితం కాదన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో టంగుటూరిది ప్రత్యేక స్థానమన్నారు. స్వతంత్రం రాకమునుపే ఆనాటి మద్రాసు రాష్ట్రానికి ప్రధానమంత్రిగా, అనంతరం దేశంలోనే తెలుగు భాషాప్రయుక్త రాష్ట్రమైన తెలుగురాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పనిచేసి పదవులకే వన్నె తెచ్చిన నాయకుడిగా నిలిచాడన్నారు. ప్రకాశం పంతులు సేవలకు గుర్తుగా రాష్ట్రంలోనే ఒక జిల్లాకు, విజయవాడ బ్యారేజీకి, పలు విద్యాసంస్థలకు ఆయన పేరు పెట్టారన్నారు. ఆయన చూపిన తెగువ, చేసిన త్యాగం , సాధించిన విజయాలు అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఎఒ ప్రసన్నకుమారి, జాతీయ గ్రామీణ ఉపాదిహామీ సిబ్బంది మాల్యాద్రి, రమణయ్య, సునీల్, జవహర్, కార్యాలయ టైపిస్ట్ రఘురామిరెడ్డి, లక్ష్మి , ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

వింజమూరు,ఆగస్ట్23,ప్రభాతవార్త: వింజమూరు మండలానికి నాడు-నేడు పథకంలో మంజూరైన భవన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలతో భవనాలు నిర్మించాలని ప్రోగ్రామ్ మానిటరింగ్

ఎర్రకోట వద్ద సెల్యూట్ చేసిన జెబి విద్యార్థిని

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదిన ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన ఎన్‌సిసి ప్యారేడ్ నందు కావలి జవహర్ భారతి కళాశాలలో బికాం కంప్యూటర్స్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఎన్‌సిసి విద్యార్థిని వై.రక్షిత పాల్గొన్నారు. కేర్ టేకర్ జె.ఎస్.కిరణ్, హరికృష్ణలు ఈ విద్యార్థినికి శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయికి పంపారు. నెల్లూరు ఎన్‌సిసి యూనిట్‌కు చెందిన జగన్మోహన్‌రెడ్డి, ఎవో ఎ.కె.పాండ్య, సివో అవినాష్ చంద్రల సహకారంతో విద్యార్థిని రక్షిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ పేరేడ్‌కు ఎంపిక చేయడం జరిగింది. రక్షిత ఢిల్లీకి వెళ్లి తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల యాజమాన్యం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, ఎస్‌ఎఫ్‌సి డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, పిడి ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రక్షితను అభినందించారు.

వైభవంగా పోలేరమ్మ తల్లి పల్లకీసేవ

సంగం ఆగష్టు 23 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలోని గ్రామదేవత పోలేరమ్మతల్లి ఆలయంలో మంగళవారం వేడుకగా పల్లకీసేవ ఉత్సవం నిర్వహించారు. అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పల్లకీని మోసారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా చెంబేటి రామూర్తి,సరస్వతమ్మ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమాలను బండా హరికిషోర్‌రెడ్డి పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారిని సేవించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

తెల్లగుంటలో త్వరలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

బిట్రగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త బోగోలు మండలం తెల్లగుంట గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా పట్టిపీడుస్తున్న తాగునీటి సమస్యని పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం తెల్లగుంట, ఉమామహేశ్వరపురం గ్రామాలలో గడపగడపకు ప్రజల వద్దకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తాము తాగునీటికి పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఈ గ్రామాలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు. మండలంలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరులో ప్రాధాన్యత కల్పించి పరిష్కరిస్తున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా, ఎక్కడైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని మహిళల్ని ప్రశ్నించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష ఇళ్ళకు సైతం తాము వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ధైర్యంగా అడగగలుగుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే పథకాలు అందించిందని, జగనన్న ప్రభుత్వం మాత్రం ప్రజాప్రతినిధులతో పనిలేకుండా సచివాలయ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో గోవిందరావు, ప్రజాప్రతినిధులు, వైసిసి నేతలు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు మంగళవారం నెల్లూరులోని ఉపాధి కల్పనా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రకేసరి భారతదేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా జిల్లా ఉపాధికల్పనాధికారి కొనియాడారు.

ఆదర్శంగా గణేష్ ఘాట్

నెల్లూరురూరల్, ఆగష్టు23 ప్రభాతవార్త రూరల్ పరిధిలో ఇరగాళమ్మ గుడి వద్ద నిర్మిస్తోన్న గణేష్ ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని శరవేగంగా నిర్మిస్తోన్న ఘాట్ పనులను మేయర్ పోట్లూరు స్రవంతి కలసి మంగళవారం పరిశీలించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన ఘాట్ తన నియోజకవర్గంలో రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. విక్రమ సింహపురి ఉత్సవ కమిటి సలహాలు, సంప్రదింపులను పరిగణనలోకి తీసుకుని ఘాట్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. కార్పోరేటర్ విజయలక్ష్మి, నాయకులు మిద్దె మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఈ-శ్రమ్ వలన అనేక ఉపయోగాలు

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ -శ్రమ్ యాప్‌లో ప్రతి ఒక్కరూ పూర్తివివరాలు నమోదు చేసుకుని కార్డులు పొందాలని సహాయ కార్మిక శాఖ అధికారి గౌస్ బాషా తెలిపారు. కోవూరులోని కోనమ్మ తోటలో ఉన్న గ్రామ సచివాలయం-5లో మంగళవారం వలంటీర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శ్రమ్ యాప్‌లో నమోదు చేసుకోవడం వలన అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రమాద బీమాతో పాటు ఆకస్మికంగా మృతి చెందిన వారికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకంలో 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వారుఈ పథకంలో చేరేందుకు అర్హులన్నారు. గ్రామ వలంటీర్లు వారి వారి పరిధిలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుని కార్డును ఉచితంగా పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కార్మిక శాఖ అధికారులు పీఎం శ్రీనివాసులు, శ్రీనివాసులు నాయుడు, రామారావు, ఐ. వెంకటేశ్వర్లు, వలం టీర్లు ఉన్నారు.

టంగుటూరికి ఘన నివాళులు

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఆంధ్రకేసరి , మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ పద్మజ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అటువంటి మహనీయుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఆర్ఐలు రాకేష్, రమణయ్య, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనాథ్, ఉరూస్, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పథకాల అమలుపై ప్రజల్లో అవగాహన

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : కార్మిక శాఖ అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన కార్మిక శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కొరకు శ్రమయోగి మాంధన్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకంలో భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, బీడీ కార్మికులు అర్హులన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వారు మాత్రమే ఈ పథకంలో చేరేందుకు అర్హులన్నారు. ఈ పథకంలో కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలోని రాష్ట్ర కార్మిక శాఖ ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో నమోదయ్యేవారు వారి వయస్సు బట్టి 55 రూపాయల నుంచి 200 వరకు నెలకు చెల్లించే సదుపాయం కూడా ఉందన్నారు. ఈ పథకంలో చేరిన వారికి 60 సంవత్సరాలు దాటిన తర్వాత నెలవారీ 3 వేలు చొప్పున భరోసా పింఛన్ వారికి అందుతుందన్నారు. ఇటువంటి మంచి స్కీమ్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవలని సహాయ కార్మిక శాఖ అధికారి గౌస్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు శ్రీనివాసులు నాయుడు, రామారావు, ఐ. వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రకాశం పంతులు ఆదర్శనీయులు

నెల్లూరురూరల్, ఆగష్టు23 ప్రభాతవార్త తెలుగు జాతి గుండె ధైర్యాన్ని చాటిచెప్పిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనాయులని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని మద్రాస్ బస్టాండు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రకాశం పంతులు చేసిన పోరాటపటిమ ప్రస్తు తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రకాశంపంతులు చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. స్థానిక కార్పోరేటర్ దాసరి అమృత, డివిజన్ కమిటి అధ్యక్షులు రాజేష్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి అందరికీ ఆదర్శం

నెల్లూరుటౌన్,ఆగస్టు 23 ప్రభాతవార్త ఆంధ్రకేసరిగా,టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భాషా ప్రయోక్త రాష్ట్రాల్లో భాగంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక 1953 అక్టోబర్ 1వ తేదిన ప్రకాశం పంతులు తొలిరాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. తెలుగువారి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటారని నెల్లూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కొర్రపాటి మురళీమోహన్‌రావు పేర్కొన్నారు. అత్యంత పేద కుటుంబంలో ఆయన ఆగస్టు 23వ తేది 1872లో జన్మించారని,తన న్యాయవాద వృత్తిని సైతం పక్కనబెట్టి స్వాతంత్ర కోసం పోరాటం చేసిన వారిలో ప్రకాశం పంతుతలు సుప్రసిద్ధులని అన్నారు. ఎస్.ఆర్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం నెల్లూరు నగరంలో టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి వేడుకలను పురస్కరించుకుని టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా 1928 ఫిబ్రవరి 3న చెన్నైలో జరిగిన ఉద్యమంలో పోలీసులకు గుండెలు చూపుతూ ధైర్యం ఉంటే కాల్చండి అంటూ సవాల్ చేశారన్నారు. ఆనాటి ఆసంఘటన వీరికి ఆంధ్రకేసరి అనే బిరుదు తెచ్చిపెట్టిందని తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో రవిగోగులపల్లి తదితరులు పాల్గొన్నారు.

కరుణాకర్ మృతికి కారకుల్ని వెంటనే అరెస్ట్ చేయాలి

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారణమైన వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను ఇప్పటికైనా అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 'చలో కావలి'కి పిలుపు ఇస్తామని టిడిపి ఎస్సీ సంఘాల నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో మంగళవారం కావలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో టిడిపి నేతలు, ఎస్సీ సంఘాల నేతలు భారీ స్థాయిలో తరలివచ్చి నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. సియం డౌన్‌డౌన్ అంటూ, నిందితుల్ని అరెస్ట్ చేయాలన్న నినాదాలతో ఓవర్ బ్రిడ్జి అంబేద్కర్ సెంటర్ మారుమోగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నేతలు ఏగూరి చంద్రశేఖర్, ఆత్మకూరి నాగరాజు, మొగిలి కల్లయ్య, జ్యోతిబాబురావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, కుందుర్తి కిరణ్‌కుమార్,గుత్తికొండ కిషోర్‌బాబు, వికలాంగ రాష్ట్ర నేత మండవ వెంకట్రావు, దేవకుమార్ మాదిగ,మైనార్టీ నేత ఎస్.కె.మస్తాన్, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఉప్పుటూరి బాలగురుస్వామి, మహిళా నేతలు పాల్గొని మాట్లాడారు. దుగ్గిరాల కరుణాకర్ ఎంతో మనోవేదనతో సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. చనిపోయి నాలుగు రోజులు కావస్తున్నా నేటికీ పోలీసులు అరెస్ట్ చేయలేదన్నారు. మృతికి కారకులైన వారిని అరెస్ట్ కాకుండా కావలి శాసనసభ్యులు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. దళితులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టేందుకే జగన్ ప్రభుత్వం వచ్చిందన్నారు. జగన్ అమలు చేసే పథకాలలో కొత్తగా మాల కుల స్తుల్ని అంతమొందించే పథకం రూపొందించారన్నారు. ఇకనైనా దౌర్జన్యాలకు స్వస్తి చెప్పాలన్నారు. లేకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. వైసిపి నాయకుల దౌర్జన్యాలకు ఈ రాష్ట్రంలో లెక్కలేనన్ని కుటుంబాలు బలై అయ్యాయన్నారు. వీరి అరాచకాలకు అంతం లేకుండా పోతుందన్నారు. ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడే రోజులు వచ్చాయన్నారు. కరుణాకర్ కుటుంబం ఉసురు ఈ వైసిపి నేతలకు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. మృతుడి కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి నాయకులు, దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నెల్లూరు,ఆగస్టు23 ప్రభాతవార్త-విద్య విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ జిల్లాలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ఓ, పిడిఎస్యూ,ఎఐఎస్ఎఫ్, ఎస్ఎస్యూఐ, ఎఐడిఎస్ఓ వంటి విద్యార్థి సంఘాలు కలిని బంద్ నిర్వహించటంతో అవాంచనీయ సంఘటలను జరుగకుండా ముందుగానే జిల్లాలోని అన్నీ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు సెలవును ప్రకటించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు నగరంలో భారీ ర్యాలీని నిర్వహించిన ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఎన్ఈపి 2020ను వెంటనే రద్దుచేయ్యాలన్నారు. 3,4,5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయటం దారుణమని వెంటనే జిఓ నెంబర్స్ 84,85,117,128 లను రద్దుచేయ్యాలని కోరారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గుడుస్తున్నా అనేక పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాకానుక, పాఠ్యపుస్తకాలు అందలేని వాటిని వెంటనే అందించాలన్నారు. జిఓ నెంబర్ 77ని రద్దుచేసి విద్యార్థులకు పూర్తి ఫీజును చెల్లించాలన్నారు. కామన్ పీజీ పరీక్షలను రద్దుచేయ్యాలన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో పీజులు, పుస్తుకాల పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. కాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను డిఎస్సీ ద్వారా విడుదల చేసి భర్తీచేయ్యాలన్నారు. పెంచిన బస్ చార్జీలను తక్షణం తగ్గించాలన్నారు. విద్యారంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఇది సరైన పద్ధది కాదన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళణ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయులు మస్తాన్, చైతన్య, వంశీ, రాజు, రఫీ, కరిముల్లా, అమ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి టంగుటూరి-డిఈవో

నెల్లూరు ఆగస్టు 23 ప్రభాతవార్త-విద్య దేశం గర్వించదగ్గ వ్యక్తులో టంగుటూరి ఒకరని జిల్లా విద్యాశాఖాదికారి పి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక దర్గామిట్టనందుగల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిఈవో రమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రతిరోజూ సమీక్షలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త జిల్లాస్థాయి అధికారులు వారానికి ఒకసారి కాకుండా ప్రతిరోజూ స్పందన అర్జీలపై సమీక్షించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా అధికారులతో సమావేశమైన ఆయన స్పందన అర్జీలపై మాట్లాడారు. స్పందన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేకశ్రద్ధ చూపాలన్న ఆయన వారానికి ఒకసారి కాకుండా ప్రతిరోజూ స్పందన అర్జీలపై పరిశీలన జరపాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్న ఆయన ఎటువంటి పెండింగ్ లేకుండా గడువు దాటకుండా స్పందన అర్జీలను పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలపై ప్రతి మంగళవారం ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యక్షంగా సమీక్షిస్తున్నారన్న కలెక్టర్ ఈ నేపథ్యంలో అధికారులు స్పందన అర్జీలపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా రెవెన్యూ...పంచాయితీ..మునిసిపాలిటీశాఖలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు పెండింగ్‌లో వుంటున్నాయన్న చక్రధర్‌బాబు ఆయాశాఖల అధికారులు అర్జీల పరిష్కారానికి మరింత చొరవ చూపా లన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, డిఆర్వో వెంకటనారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహేష్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీ సాంబశివారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, బీసీ కార్పోరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, సమగ్రశిక్ష ఏపిడీ ఉషారాణి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, మైనా రిటీ సంక్షేమశాఖాధికారి హమీద్, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ విజ యకుమార్‌రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, సర్వే-ల్యాండ్‌రికార్డు ఏడి హనుమాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.